వింటూ - చూస్తూ కూడా నవ్వుకుంటూ ఉంటారు. ఇప్పుడింకా ధర్మరాజుకి పని చెప్పటం లేదు. స్నేహం అందరినీ నడిపిస్తూ ఉంది. స్నేహం ఉన్న కారణంగానే వచ్చారు కదా! కనుక ఆ స్నేహానికి బదులుగా బాప్‌దాదా కూడా కోటానుకోట్ల రెట్లు స్నేహాన్నిస్తున్నారు. దేశవిదేశాలలో ఉన్న పిల్లలందరు స్నేహమనే విమానం ద్వారా మధువనానికి చేరుకున్నారు. బాప్‌దాదా మిమ్మల్ని అందరినీ సాకారరూపంలో మరియు స్నేహ స్వరూపంలో పిల్లలందరినీ చూస్తున్నారు. మంచిది.

స్నేహంలో లీనమై ఉన్న సమీప పిల్లలందరికీ, స్వరాజ్యాధికారి నుండి విశ్వరాజ్యాధికారి అయ్యే శ్రేష్ఠాత్మలకు, సర్వప్రాప్తులతో సంపన్న శ్రేష్ఠ సంపత్తివంతులైన విశేషాత్మలకు, సదా ఒకే ధర్మం, ఒకే రాజ్యాన్ని కలిగి ఉండే స్వరాజ్యాధికారి, బాబా సమాన భాగ్యవాన్ ఆత్మలకు భాగ్యవిధాత బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సహజసిద్ధిని పొందేటందుకు జ్ఞానస్వరూప ప్రయోగిఆత్మగా అవ్వండి .... 25-11-93

యోగ ప్రయోగం యొక్క విధిని నేర్పించే జ్ఞానదాత బాబా తన జ్ఞాని ఆత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు జ్ఞానదాత, వరదాత తన జ్ఞాని ఆత్మలను, యోగి ఆత్మలను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ జ్ఞానస్వరూపంగా మరియు యోగయుక్తంగా ఎంత వరకు అయ్యారు? అని. జ్ఞానం వినటం మరియు వినిపించడానికి నిమిత్తంగా అయ్యారా లేదా జ్ఞానస్వరూపంగా అయ్యారా? సమయానుసారం యోగం జోడించేవారిగా అయ్యారా లేదా సదా యోగి జీవితం అంటే ప్రతి కర్మలో యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండే స్వతహాగా మరియు సదా యోగిగా అయ్యారా? ఏ బ్రాహ్మణాత్మనైనా మీరు జ్ఞానియేనా? యోగియేనా? అని అడిగితే ఏమంటారు? అందరూ జ్ఞాని మరియు యోగిలే కదా? జ్ఞానస్వరూపంగా అవ్వటం అంటే ప్రతి సంకల్పం, మాట మరియు కర్మ సమర్థంగా ఉంటాయి, వ్యర్థం సమాప్తి అయిపోతుంది. ఎందుకంటే ఎక్కడ సమర్థం ఉంటుందో అక్కడ వ్యర్థం అనేది ఉండలేదు. వెలుగు మరియు చీకటి రెండూ కలిసి ఉండవు కదా అలాగే జ్ఞానం అంటే ప్రకాశం, వెలుగు మరియు వ్యర్థం అంటే చీకటి. వర్తమాన సమయంలో వ్యర్థాన్ని సమాప్తి చేసుకునే ధ్యాస పెట్టుకోవాలి. అన్నింటికంటే ముఖ్య విషయం - సంకల్పరూపి బీజాన్ని సమర్థంగా చేసుకోవాలి. సంకల్పం అనే బీజం సమర్థంగా ఉంటే వాణీ మరియు కర్మ, సంబంధం సహజంగానే సమర్థంగా అయిపోతాయి. కనుక జ్ఞానస్వరూపం అంటే ప్రతి సమయం, ప్రతి సంకల్పం మరియు ప్రతి సెకను సమర్థంగా ఉండాలి. యోగి ఆత్మగా అందరు అయ్యారు కానీ ప్రతి సంకల్పం స్వతహాగా యోగయుక్తంగా మరియు యుక్తియుక్తంగా ఉండాలి దీనిలో

Created by Universal Document Converter

నెంబర్‌వారిగా ఉన్నారు. నెంబర్ ఎందుకు తయారయ్యింది? విధాత కూడా ఒకరే, విధి కూడా ఒకటే అయినా నెంబర్ ఎందుకు తయారయ్యింది? బాప్‌దాదా చూసారు - యోగీగా అయితే అయ్యారు కానీ ప్రయోగిగా తక్కువ అవుతున్నారు. యోగం చేయటం మరియు చేయించటం రెండింటిలో అందరూ తెలివైనవారే. యోగం చేయించటం రాదు అని అనేవారు ఎవరైనా ఉన్నారా? ఎలా అయితే యోగం చేసుకోవటం మరియు చేయించటంలో యోగ్యులు అయ్యారో అలాగే ప్రయోగం చేయటంలో కూడా యోగ్యంగా అవ్వాలి మరియు తయారుచేయాలి, దీనినే యోగీజీవితం లేదా యోగయుక్తజీవితం అంటారు. ఇప్పుడు ప్రయోగి జీవితం అవసరం. యోగం యొక్క పరిభాష ఏదైతే తెలుసుకున్నారో లేదా వర్ణన చేస్తున్నారో ఆ విశేషతలన్నీ ప్రయోగంలోకి వస్తున్నాయా? అన్నింటికంటే మొదట మీలో మీరు ఇది పరిశీలన చేసుకోండి - మీ సంస్కారాల పరివర్తనలో ఎంత వరకు ప్రయోగిగా అయ్యారు? అని. ఎందుకంటే మీ అందరి శ్రేష్ఠ సంస్కారాలే శ్రేష్ఠ ప్రపంచ రచనకి పునాది. పునాది గట్టిగా ఉంటే మిగతా అన్ని విషయాలు స్వతహాగా గట్టిగా అయిపోతాయి. సమయానికి సంస్కారాలు మోసం చేయటంలేదు కదా? అని చూసుకోండి. శ్రేష్ఠసంస్కారాలను పరివర్తన చేసే ఏ వ్యక్తి, వస్తువు లేదా పరిస్థితి అయినా కానీ యోగప్రయోగం చేసే ఆత్మను శ్రేష్ఠత నుండి సాధారణతలోకి తీసుకురాలేవు. విషయమే అలా ఉంది, వ్యక్తియే అలా ఉన్నారు లేదా వాయుమండలమే అలా ఉంది అందువలనే శ్రేష్ఠ సంస్కారాలను సాధారణంగా లేదా వ్యర్థంగా చేసేసాయి అంటే వారిని ప్రయోగి ఆత్మ అంటారా? ఒకవేళ సమయానికి యోగం యొక్క శక్తులు ప్రయోగంలోకి రాకపోతే వారిని ఏమంటారు? కనుక మొదట ఈ పునాదిని చూసుకోండి - ఎంత వరకు సమయానికి ప్రయోగిగా అయ్యాను? అని. ఒకవేళ స్వయం యొక్క సంస్కారాలనే పరివర్తన చేసుకునేవారిగానే అవ్వకపోతే ఇక ప్రపంచాన్ని క్రొత్తగా ఎలా పరివర్తన చేయగలరు?

ప్రయోగి ఆత్మ యొక్క మొదటి గుర్తు - సంస్కారాలపై ప్రయోగంలో సదా విజయీగా ఉంటారు. రెండవగుర్తు - ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితులపై యోగప్రయోగం ద్వారా విజయీగా ఉంటారు. సమయానుసారం ప్రకృతి యొక్క అలజడి కూడా యోగి ఆత్మను తనవైపు ఆకర్షించుకుంటుంది. అటువంటి సమయంలో యోగం యొక్క విధి ప్రయోగంలోకి వస్తుందా? యోగ పురుషులను లేదా పురుషోత్తమ ఆత్మలను ప్రకృతి ఎప్పుడైనా కానీ ప్రభావితం చేయటంలేదు కదా? ఎందుకంటే బ్రాహ్మణాత్మలు పురుషోత్తమ ఆత్మలు. పురుషోత్తమ ఆత్మలకు ప్రకృతి దాసి. యజమాని దాసి ప్రభావంలోకి వచ్చేస్తే ఏమంటారు? ఈరోజుల్లో పురుషోత్తమ ఆత్మలను సాధనాలు మరియు సౌకర్యాల రూపంలో ప్రకృతి ప్రభావితం చేస్తుంది. సాధనాలు లేదా సౌకర్యాల ఆధారంగా యోగి జీవితం ఉంటుంది. సాధనాలు లేదా సౌకర్యాలు తక్కువగా ఉంటే యోగయుక్తస్థితి కూడా తక్కువగా ఉంటుంది. దీనినే ప్రభావితం అవ్వటం అని అంటారు. యోగి- ప్రయోగి ఆత్మ యొక్క సాధన ద్వారా సాధనాలు స్వతహాగానే వస్తాయి. సాధన అనేది సాధనాల ఆధారంగా ఉండకూడదు కానీ సాధన సాధనాలను స్వతహాగానే తీసుకువస్తుంది అటువంటి వారినే ప్రయోగి ఆత్మ అంటారు. కనుక సంస్కారాల పరివర్తనలో విజయీగా మరియు ప్రకృతి ప్రభావంతో విజయీగా ఎంత వరకు అయ్యాను? అని పరిశీలించుకోండి. మూడవ గుర్తు - వికారాలపై విజయీ. పంచవికారాలు ఇతరులకు అయితే విషపూరిత సర్పాలు కానీ యోగి - ప్రయోగి ఆత్మలకు ఈ సర్పాలు కంఠహారంగా

Created by Universal Document Converter

అయిపోతాయి. బ్రాహ్మణులైన మీ యొక్క మరియు బ్రహ్మాబాబా యొక్క అశరీరి తపస్వి రూపానికి గుర్తుగా శంకరుని స్వరూపాన్ని భక్తులు ఇప్పటికీ పూజిస్తున్నారు మరియు కీర్తిస్తూ ఉంటారు. దీనికే మరో స్మృతిచిహ్నం - ఈ సర్పాలు మీకు ఎలా అధీనం అయిపోతాయంటే సంతోషంలో నాట్యం చేసే వేదికగా అయిపోతాయి. విజయీగా అయినప్పుడు ఏమి అనుభవం చేసుకుంటారు? ఏ స్థితి ఉంటుంది? సంతోషంలో నాట్యం చేస్తూ ఉంటారు కదా! ఆ స్థితినే వారు వేదికగా చూపించారు. స్థితిని కూడా వేదిక అంటారు. ఇలా వికారాలపై విజయీ అయినవారినే ప్రయోగి అని అంటారు. కనుక ఎంత వరకు ప్రయోగిగా అయ్యాను? అని పరిశీలించుకోండి. ఒకవేళ సమయానికి యోగాన్ని ప్రయోగం చేయకపోతే లేదా యోగం అనే విధి ద్వారా సమయానికి సిద్ధి పొందకపోతే దానిని యదార్థవిధి అని అంటారా? సమయం తన యొక్క తీవ్రవేగాన్ని సమయానుసారం చూపిస్తుంది. అనేకత, అధర్మం, తమోప్రధానం ప్రతి క్షేత్రంలో తీవ్రంగా పెరిగిపోతున్నాయి. ఇటువంటి సమయంలో మీ యోగవిధి యొక్క వృద్ధి లేదా విధి యొక్క సిద్ధి పొందటంలో తీవ్రవేగం ఉండాలి. నెంబరు ముందుకి వెళ్ళడానికి ఆధారం - ప్రయోగి అయ్యే సహజవిధి. బాప్‌దాదా ఏమి చూసారంటే - సమయానికి ప్రయోగం చేయటంలో తీవ్రవేగానికి బదులు సాధారణ వేగంలో ఉన్నారు. ఇప్పుడు దీనిని పెంచుకోండి. అప్పుడు ఏమౌతుంది, సిద్ధిస్వరూపాన్ని అనుభవం చేసుకుంటూ ఉంటారు. మీ జడచిత్రాల ద్వారా సిద్ధిని పొందే అనుభవం చేసుకుంటున్నారు. చైతన్యంలో మీరు సిద్ధిస్వరూపంగా అయ్యారు కనుకనే ఈ స్మృతిచిహ్నం నడుస్తూ ఉంది. మీరు మంత్రతంత్రాల ద్వారా సిద్ధిని పొందేవారు కాదు, విధి ద్వారా సిద్ధిని పొందేవారు. కనుక ఏమి చేయాలో అర్థమైందా? అన్నీ ఉన్నాయి కానీ సమయానికి ప్రయోగం చేయాలి మరియు ప్రయోగం సఫలం అవ్వాలి అటువంటి వారినే జ్ఞానస్వరూప ఆత్మ అని అంటారు. ఈవిధమైన జ్ఞానస్వరూప ఆత్మలు అతి సమీపం మరియు అతి ప్రియం.

సదా యోగం యొక్క విధి ద్వారా శ్రేష్ఠసిద్ధిని పొందేవారికి, సదా సాధారణ సంస్కారాలను శ్రేష్ఠసంస్కారాలలోకి పరివర్తన చేసుకునేవారికి, సంస్కార పరివర్తన చేసుకునే పరివర్తక ఆత్మలకు, సదా ప్రకృతిజీత్, వికారాలపై విజయం పొందే విజయీ ఆత్మలకు, సదా ప్రయోగం యొక్క తీవ్రవేగాన్ని అనుభవం చేసుకునే జ్ఞానస్వరూప, యోగయుక్త యోగి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter